నేడు వారసంతకు వేలం

తాండూర్, మార్చి 18 : రేచిని గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి శుక్రవారం నిర్వహించే వారసంతకు 2024-2025 కు గాను బహిరంగ వేలంను మంగళ వారం ఉదయం 11 గంటలకు గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహిస్తు న్నట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు షరతులకు లోబడి వేలంలో పాల్గొనాలని సూచించారు.

లక్ష్మీ అమ్మవారి బోనాలు

భీమారం, మర్చి 18 మండల కేంద్రం లోని ముదిరాజ్ కాలనీలో లక్ష్మీ అమ్మ వారి బోనాలు సోమవారం ముదిరా జ్‌లు ఘనంగా నిర్వహించారు. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ పూజలు నిర్వహించగా అర్చకులు ఆశీర్వదించారు. ఆలయ నిర్వాహకులు అణవేణి సారయ్య, ప్రవీణ్ ఎమ్మెల్యేను శాలువాలతో సత్క రించారు. ఇక్కడ ఆలయ కమిటీ సభ్యు లతో పాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

24న పెరిక సంఘం ఎన్నికలు

మంచిర్యాల అర్బన్, మార్చి 18 : జిల్లా పెరిక (పురగిరి క్షత్రియ) సంఘం ఎన్ని కలు ఈ నెల 24న నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల పట్టణాధ్యక్షుడు చంద్ర మౌళి సోమవారం ఒక ప్రకటనలో తెలి పారు. మంచిర్యాల గార్డెన్‌లో ఉదయం 10.30 గంటలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుందని వెల్లడించారు. జిల్లాలోని కుల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. రాష్ట్ర పెరిక సంఘం కార్యవర్గం, భవన నిర్మాణ కమిటీ చైర్మన్, కార్యవర్గ సభ్యులు పాల్గొంటారని తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన కాంద్రాపు పరమేష్, తండ్రి: భుమన్న, వయస్సు: 36 సం॥లు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇ. నెం. 12- 8/4, గౌతమినగర్, మంచిర్యాల ఆదేశానుసారంతో తెలియపరుచునది ఏమనగా పైన తెలిపిన క్లయింట్ ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని దాని యజమాని మరియు అనుభవదారు అయిన కొట్లూరి సుధీర్ కుమార్, తండ్రి: కొట్లూరి భీమయ్య, వయస్సు: 35 సం॥లు, వృత్తి: వ్యాపారము, నివాసము: ఇంటి నెం. 16-1/1, పాత మంచిర్యాల, మం మంచిర్యాల, జిల్లా, మంచిర్యాల గార్ల నుండి కొనుగోలు నిమిత్తమై తేది: 01-03-2024 రోజున కొంత మొత్తం విక్రయ ధనం చెల్లించి విక్రయ ఒప్పందం కుదుర్చుకొనియున్నారు. షెడ్యూలు భూమి: గ్రామము మంచిర్యాల, కోడ్ నెం.98 నకు చెందిన పట్టా ఇంటి నివాస భాశీ స్థలము సర్వే నెం.153/అ, 153/ఆ లలోని విస్తీర్ణము: 200 చదరపు గజములు, మంచిర్యాల మున్సిపాలిటీ, మంచిర్యాల మండలం, మంచిర్యాల జిల్లా పరిధిలో కలదు. ఇట్టి భూమికి హద్దులు: తూర్పు: 30 ఫీట్ల రోడ్డు, పడమర: గడ్డం రాజలింగు గారి భూమి, ఉత్తరం: విక్రయదారు ప్లాటు, పైన తెలిపిన షెడ్యూలు ఆస్తి కొట్లూరి సుధీర్ కుమార్ గార్లకు అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ ఆటార్నీ (విత్ పొజిషన్) దస్తావేజు నెం: 21520/2023, తేది: 16-02- 2023 ద్వారా 1. నేరెళ్ళ పూర్ణచందర్, 2. ఊదరి చంద్రమోహన్, 3. కందికట్ల మధుకుమార్ గార్ల నుండి సంక్రమించినది. ఇట్టి షెడ్యూలు భూములపై మరియు ఇట్టి అమ్మకముపై ఏవైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు, తనఖా తాకట్టు, కోర్టు కేసులు మరియు ఇతర లావాదేవీలు యున్నచో ఈ దిగువ అడ్రస్ నందున 7 రోజుల గడువులోగా తగిన ఆధారాలతో రాతపూర్వకంగా తెలియపర్చగలరు. లేని యెడల, ఇట్టి షెడ్యూలు ఆస్తి నిర్వివాదమైన భూమిగా నా క్లయింట్ భావించి షెడ్యూలు ఆస్తిని మిగితా విక్రయధనం చెల్లించి తన పేరున గాని, నామిని పేరుపై గాని రిజిస్ట్రేషన్ చేసుకుందురు. అటు తదుపరి వచ్చిన ఎలాంటి అభ్యంతరాలు ఆక్షేపణలు చెల్లనేరవు.

18-03-2024 మంచిర్యాల
ఇట్లు: సం/- పూదరి శ్రీకర్, అడ్వకేట్
ఇ.నెం. 4-23, లక్ష్మి థియేటర్ ఎదురుగా, మంచిర్యాల. సెల్: 9849652083

నమస్తే తెలంగాణ CLASSIFIED
ఉచిత శిక్షణ-ఉపాధి
jobs Apply Now!
★Solar, 5G, Drone, Hardware లతో పాటు కంప్యూటర్‌లో ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశం కల్పించబడును. Cont: PMKK, కోటక్ మహింద్ర బ్యాంక్ ఎదురుగా, మంచిర్యాల. సెల్: 7095780999, 7095906999, 7095807999.
NTK-311116

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

- తాండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి
- ఎన్నికల నేపథ్యంలో అంతర్ జిల్లా చెక్‌పోస్టు వద్ద పోలీసుల తనిఖీలు

తాండూర్: రేపల్లెవాడ అంతర్ జిల్లా చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సీఐ కుమారస్వామి

తాండూర్, మార్చి 18 : పార్లమెంట్ ఎన్నికల నేప థ్యంలో అంతర్ జిల్లా పోలీస్ చెక్‌పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని తాండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కుమారస్వామి చెక్‌పోస్ట్ సిబ్బం దికి సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రేపల్లెవాడ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్‌పోస్టును సీఐ సోమవారం తనిఖీ చేశారు. అక్కడ ఉన్న సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బారికేటింగ్ , వాహన తనిఖీ సమ యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కి వ్యతిరేకంగా

దండేపల్లి: గూడెం వద్ద తనిఖీ చేస్తున్న పోలీసులు

లభించిన డబ్బులు ఇతర సామగ్రిని స్వాధీనం చేసు కునే విధానం, తదుపరి చర్యల గురించి సిబ్బందికి వివరించారు. అనంతరం వాహనాల తనిఖీ చేప ట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలు ఎన్నికల సందర్భంగా విధించిన ఆంక్షలను పాటిం చాలని ఏదైనా సమాచారం ఇవ్వాల్సి ఉంటే డయల్ 1950కు ఫోన్ చేయాలని, లేదా సీ విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు ఇక్కడ బెల్లంపల్లి ఆర్డీవో కార్యాలయ సూపరింటెండెంట్ పోచయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

గూడెం వద్ద తనిఖీలు

దండేపల్లి, మార్చి18: పార్లమెంట్ ఎన్నికల నేప థ్యంలో మండలంలోని గూడెం, తాళ్లపేట వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టుల వద్ద లక్షెట్టిపేట సీఐ నరేందర్, దండేపల్లి ఎస్ఐ స్వరూప్‌రాజ్ ఆధ్వ ర్యంలో సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాలు క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ, వివరాలు సేక రించారు. ఇక్కడ స్థానిక పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పాఠశాలకు క్రీడా సామగ్రి పంపిణీ

ఆట వస్తువులు పంపిణీ చేస్తున్న బ్యాంక్ సిబ్బంది, హెచ్ఎం

దండేపల్లి, మార్చి18: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశా లకు కెనరా బ్యాంక్ సౌజన్యంతో రూ.25వేల ఆటవస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం శంకర్‌గౌడ్ మాట్లాడుతూ సర్కారు బడిలో చదివే పేద పిల్లలకు కెనరా బ్యాంక్ వారు ఆటవస్తు వులు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బ్యాంక్ అసిస్టెంట్ జోనల్ మేనేజర్ మాధవి, మేనే జర్లు రాజ్‌కుమార్, వాసు, లక్షెట్టిపేట బ్రాంచ్ మేనేజర్ రవీందర్, శాంతికుమార్, వివేక్, నరేశ్, వెంకటేశ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణతోనే మనుగడ

మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ ప్రసన్నకుమార్

లక్షెట్టిపేట, మార్చి 18: పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని జాతీయ పర్యావరణ విద్యా సమన్వయకర్త, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నివారణ మండలి సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రసన్న కుమార్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో నీటిజాడ, దాని వినియోగం, ప్లాస్టిక్‌పై ఏర్పాటు చేసిన సెమినార్‌లో పాల్గొని మాట్లాడారు. నిత్య జీవితంలో ప్రకృతి మనకు సహజ జీవన మార్గాలను ఏర్పాటు చేసిందన్నారు. మానవుడు సహజ వన రులను ధ్వంసం చేస్తూ తన మనుగడను తానే ప్రశ్నార్థకం చేసుకుం టున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వాడకం పూర్తిగా మానే యాలని, నీటిని వృథా చేయవద్దని కోరారు. ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజా, వైస్ ప్రిన్సిపాల్ గంగయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాలలను మోసం చేసింది

మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్

మంచిర్యాల అర్బన్, మార్చి 18 : కాంగ్రెస్ ప్రభుత్వం 37 కార్పొరే షన్ చైర్మన్లను ప్రకటించి ఎస్సీల వాటా విస్మరించి మాలలను మోసం చేసిందని మాల మహానాడు ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్య క్షుడు జూపాక సుధీర్ మండిపడ్డారు. సోమవారం మంచిర్యాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాల, మాది గలకు సమన్యాయం చేస్తానన్న కాంగ్రెస్ మాట తప్పిందని, మాల లను నమ్మించి సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై పునరాలోచించి మాలలకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షుడు ముత్యమాల పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి దాసండ్ల ప్రభాకర్, కార్యదర్శి కాసర్ల యాదగిరి, సందుల గంగారాం, మాదాసు మహేందర్, సోగాల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏటీఎం చోరీకి యత్నించిన ఒకరి అరెస్ట్

మంచిర్యాల ఏసీసీ, మార్చి 18: ఏటీఎంలో డబ్బులను దొంగలిం చడానికి యత్నించిన ఓ వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించి నట్లు మంచిర్యాల పట్టణ సీఐ బన్సీలాల్ తెలిపారు. పట్టణ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను వెల్లడించారు. సోమవారం రైల్వేస్టేషన్ సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఉత్తరప్రదేశ్‌లోని ఫతేపూర్ జిల్లాకు చెందిన గౌరవం మిశ్రా అనుమా నాస్పదంగా తిరుగుతూ కనిపించాడు. అదుపులోకి తీసుకొని విచా రించగా పట్టణంలోని జనతాబార్‌లో పని చేస్తున్నట్లుగా పేర్కొ న్నాడు. ఆదివారం రాత్రి 10.30 గంటలకు రైల్వే సమీపంలోని ఏటీ ఎంలో దొంగతనం చేయడానికి ప్రయత్నం చేసినట్లు తెలిపాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొ న్నారు. ఇక్కడ ఎస్ఐ మహేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూడాలి

- అదనపు కలెక్టర్ రాహుల్
- పోలింగ్ కేంద్రాల పరిశీలన

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్

నెన్నెల, మార్చి18: ఓటరు జాబితాల్లో తప్పులు లేకుండా చూడాలని అదనపు కలె క్టర్ రాహుల్ అధికారులను ఆదేశించారు. మండలంలోని పోలింగ్ కేంద్రాలను సోమ వారం ఆయన పరిశీలించారు. నెన్నెల, మైలారంలోని పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యా లను అడిగి తెలుసుకున్నారు. ఓటు హక్కు వినియోగించుకునే వీలులేని వృద్ధులు, దివ్యాంగులకు ఏర్పాటు చేయాల్సిన సదుపా యాలను బీఎల్‌వోలకు వివరించారు. ఫారం 12 డీని వారికి అందజేయాలన్నారు. ఓటు హక్కు ఉండి కేంద్రానికి వెళ్లలేని వారిని ముందుగానే గుర్తించి తగిన ఏరాట్లు చేయా లన్నారు. ఇందుకోసం ప్రత్యేక ఎన్నికల టీం ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. కదలలేని వారి ఇంటికి ప్రత్యేక టీం వెళ్లి అక్కడే ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకో వాలన్నారు. ఇక్కడ తహసీల్దార్ రమేశ్, ఎంపీ డీవో దేవేందర్ రెడ్డి, ఆర్ఐ గణేశ్, ఎంపీవో శ్రీనివాస్, బీఎల్‌వోలు ఉన్నారు.

ఎమ్మెల్సీ కవితను వెంటనే విడుదల చేయాలి

- ఎమ్మార్పీఎస్ (టీఎస్) జిల్లా ఇన్‌చార్జి మధురాజ్

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ (టీఎస్) జిల్లా ఇన్‌చార్జి మధురాజ్

చెన్నూర్, మార్చి 18: ఎమ్మెల్సీ కవితను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ (టీఎస్) జిల్లా ఇన్‌చార్జి మధురాజ్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిర సనగా ఎమ్మార్పీఎస్ (టీఎస్) ఆధ్వర్యంలో చెన్నూర్ లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సోమవారం నిరసన తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసమే ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారని ఆరోపించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చే ముందు రోజు ఒక మహిళను అరెస్టు చేయడం చాలా దుర్మార్గమని పేర్కొన్నారు. కవిత అరెస్టుకు నిరసనగా రాష్ట్రం మొత్తం ఆందోళనలను చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ (టీఎస్) నాయ కులు శ్రావణ్, ప్రశాంత్, శ్రీధర్, రవి, పున్నం, రాజన్న, పోచం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంబురంగా పోషణ పక్షోత్సవాలు

దండేపల్లి, మార్చి 18: వందూర్‌గూడ అంగన్‌వాడీ కేంద్రంలో సోమ వారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి చిన్నారులకు అన్న ప్రాసన, అక్షరాభ్యాసం చేశారు. పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరిం చారు. ఇక్కడ అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు ఉన్నారు.

తాండూర్, మార్చి 18 : పోషణ పక్వాడ్‌లో భాగంగా సోమవారం మాదారం, తాండూర్ సెక్టార్ల పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్లలో సోమ వారం పోషణ్ పక్వాడ్ కార్యక్రమాలు నిర్వహించారు. తాండూర్ ఐబీ ఏరియా-1 అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ మమత పాల్గొని గర్భి ణులకు సామూహిక సీమంతాలు నిర్వహించి పౌష్టికాహారం, పోషక ప్రయోజనాల గురించి తల్లులు, గర్భిణులకు అవగాహన కల్పించారు. 6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేస్తూ వారికి 7 నెలల నుంచి అదనపు పౌష్టికాహారం అందించాలని తల్లులకు సూచించారు. పోషణ పక్షోత్సవాలు ఈ నెల 23 వరకు కొనసాగుతాయని వెల్లడించారు. అనం తరం తల్లులతో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. అంగన్‌వాడీ టీచర్లు లీలా రాణి, సుజాత, ఆయాలు, తల్లులు, పిల్లలు, బాలికలు పాల్గొన్నారు.

కన్నెపల్లి, మార్చి 18 : కన్నెపల్లిలోని 1, 2 అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమ వారం పోషణ పక్షోత్సవాలను ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఇందిర ఆధ్వ ర్యంలో నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు పద్మ, అనిత, సరిత, భీంబాయి, ఆయాలు భూమక్క, ప్రమీల, విజయ పాల్గొన్నారు.

కాసిపేట, మార్చి 18 : చింతగూడ అంగన్ వాడీ కేంద్రంలో పోషకా హార పక్షోత్సవాల సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత, అదనపు ఆహా రంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ గెడం పల్లవి, ఉపాధ్యాయుడు బనావత్ ప్రకాశ్, ఏఎన్ఎం ఉమాదేవి, రమా దేవి, ఆశ వర్కర్ అంబిక, తల్లులు, గర్భిణులు, పిల్లలు పాల్గొన్నారు.

మంచిర్యాల అర్బన్: ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్ వాడీ సిబ్బంది

మంచిర్యాల అర్బన్, మార్చి 18 : పట్టణంలోని ఏసీసీ-3 అంగన్ వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇందిర హాజరై పోషకాహారం తీసుకో వడంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. అంగన్ వాడీ టీచర్ ఎన్ పద్మ, ఆయా లత తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట 2 ఇంక్లైన్ గనిపై కార్మికుల ఆందోళన

కాసిపేట, మార్చి 18 : మందమర్రి ఏరియాలోని కాసిపేట 2 ఇంక్లైన్ గనిపై కార్మికులు ఆందోళనకు దిగారు. ఇటీవల గని కార్మికుడి మృతికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని, రక్షణ చర్యలు లేక గనిలో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు.గని కార్మికుడు చనిపోతే కనీసం అంతక్రియలకు అధికారులు ఎవరూ రాకపోవడం దారుణమన్నారు. కార్మికులు చనిపోతే ఒక రకంగా, మైనింగ్ స్టాఫ్ చని పోతే ఒక రకంగా వ్యత్యాసం చూపిస్తున్నారని మండిపడ్డారు. కాలం చెల్లిన పనిముట్లు కార్మికులకు ఇస్తున్నారని, వాటిని మార్చాలని అధికా రులకు ఎన్నిసార్లు విన్నంచినా పట్టించుకోకపోవడంతో కార్మికుడు మృతి చెందాడని తెలిపారు. మృతికి కారణమైన ఇంజినీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే గనిలో కార్మికుల సమ స్యలు పరిష్కరించాలని లేదంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చ రించారు. గని మేనేజర్, ఏజెంట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి, నిర్లక్ష్యానికి కారణమైన అధికారులపై ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తా మని హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళన విరమించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మంచిర్యాల శాఖ, మంచిర్యాల టవర్స్, IB చౌరాస్తా, మంచిర్యాల-504 208, ఇ-మెయిల్: ubin0561011@unionbankofindia.bank : టెలిఫోన్ - 08736-253588.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
{సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)}

దిగువ సంతకందారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 16,39,298/- (పదహారు లక్షల ముప్పై తొమ్మిది వేల రెండు వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీత: శ్రీ ముక్కా శ్రీధర్ గారిని** కోరుతూ 02.01.2024 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **13 మార్చి, 2024న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 29.12.2023 నాటికి **రూ. 16,39,298/- (పదహారు లక్షల ముప్పై తొమ్మిది వేల రెండు వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

తెలంగాణ - 504208, మంచిర్యాల జిల్లా, SRO మంచిర్యాల, మంచిర్యాల మున్సిపాలిటీ పరిధులలో, ఇంటి నం. 13-253/1 దగ్గర, 168.75 చ.గజాల విస్తీర్ణపు ప్లాటు, గర్భిళ్ళ శివారులోని కోడ్ నం. 83, సర్వే నం. 86/13తో గల ఇంటి ఆస్తి. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు: మట్ల బాల్ రాజ్ రెడ్డి భూమి, పశ్చిమం: మున్సిపల్ రోడ్, ఉత్తరం: కె. శ్రీనివాస్ కాంపౌండ్ వాల్, దక్షిణం: గంప శ్రవణ్ భూమి.

తేది: 13.03.2024
ప్రదేశం: మంచిర్యాల
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రిపోర్టర్‌పై దాడి కేసులో ఇద్దరి అరెస్టు

చెన్నూర్ టౌన్, మార్చి 18 : ప్రెస్ రిపోర్టర్‌పై దాడి చేసిన కేసులో శ్రీరాంపూర్‌లోని అరుణక్క నగర్‌కు చెందిన మేకల రమేశ్ (34), గుర్రం రాజేశ్ (32)ను సోమవారం అరెస్టు చేసినట్లు చెన్నూర్ పట్టణ సీఐ రవికుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మేకల రమేశ్‌కు వరుసకు చెల్లెలు(మైనర్) ఇంటర్ పరీక్షల సమయంలో స్థానిక ప్రెస్‌క్లబ్ నుంచి పరీక్ష రాసేందుకు వెళ్లేది. ఆ సమయంలో వెంకట్రాజం (ఫిర్యాదుదారుడు) తనను వేదిస్తున్నాడని బాలిక.. రమేశ్‌కు తెలిపింది. దీంతో రమేశ్ తన స్నేహితుడు రాజేశ్‌తో కలిసి ఈ నెల 11వ తేదీన రాత్రి 9:30 గంటల ప్రాంతంలో బస్టాండ్ సమీపంలోని ప్రెస్‌క్లబ్ వద్ద వెంకట్రాజంపై దాడి చేశాడు. వెంకట్రాజం తప్పించుకొని పారిపోగా, వారిద్దరూ అక్కడి నుంచి బస్‌లో శ్రీరాంపూర్ బయల్దేరారు. వెంకట్రాజం ఫిర్యాదు మేరకు పోలసులు కేసు నమోదు చేసి, బస్టాండ్ సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించారు. వాటి ఆధారంగా ఇద్దరిని గుర్తించి సోమవారం అరెస్టు చేశారు. కాగా, సదరు విషయం తెలియక వార్తా పత్రికల్లో బియ్యం అక్రమ దందాపై కథనాలు రాయడంతోనే దందా చేసే దుండగులు తనపై దాడిచేశారని ఫిర్యాదుదారుడు ఆరోపించినట్లు సీఐ పేర్కొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

మంచిర్యాల అర్బన్, మార్చి 18 : మంచిర్యాల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాంకు ఆఫ్ ఇండియా (బీవోఐ) శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నేషనల్ బ్యాంకింగ్ గ్రూప్ (ఎన్‌బీజీ) సౌత్-2 జనరల్ మేనేజర్ వివేకానంద్ దూబే కోరారు. సోమవారం పట్టణంలోని ఇక్బాల్ అహ్మద్‌నగర్‌లో ఏర్పాటు చేసిన బీవోఐ నూతన శాఖను తెలంగాణ జోనల్ మేనేజర్ మైలబత్తుల శుభాకర్, డిప్యూటీ జోనల్ మేనేజర్ హెచ్ఎన్ శ్రీవాత్సవ, అనిరుధరావు దేశ్‌పాండే, మంచిర్యాల బ్రాంచ్ మేనేజర్ మహ్మద్ జీషాన్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారులకు మెరుగైన సేవలను అందించేందుకు అన్ని రకాల సౌకర్యాలతో నూతన శాఖను ఏర్పాటు చేశామన్నారు. హౌసింగ్, ఎడ్యుకేషన్, అగ్రికల్చర్, పర్సనల్, వాహన తదితర రుణాలను తక్కువ వడ్డీకి అందిస్తున్నట్లు తెలిపారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

సీసీసీ నస్పూర్, మార్చి 18: జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంచిర్యాల జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా సోమవారం నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో మంచి ర్యాల, నస్పూర్ జర్నలిస్టులతో పాటు రెడ్డి సంఘం నాయకులు సత్కరిం చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షే మంలో భాగంగా హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్, ఇంటి స్థలాలపై ప్రభు త్వంతో చర్చించామన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత జర్నలిస్టుల ఇంటి స్థలాలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

నర్సరీని పరిశీలించిన డీఆర్డీవో

జన్నారం, మార్చి 18 : మల్యాల గ్రామ పంచాయతీ నర్సరీలోని మొక్కలను డీఆర్డీవో కిషన్ సోమవారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మ